క్లుప్తంగా

గూడూరులో 'ఉపాధి'ని అమలు చేయాలి

గూడూరు రూరల్: గూడూరు పట్టణంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మోహన్ డిమాండ్ చేశారు. గూడూరులోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం కార్మికులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో 80 శాతం ప్రజలు వ్యవసాయం, ఇతర కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్నారని, నగర పంచాయతీగా మార్పు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకాన్ని లేకుండా చేసిందన్నారు. దీంతో వేసవిలో స్థానికంగా పనులు లేక ప్రజలు దూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. కావున ప్రభుత్వం స్పందించి గూడూరులో ఉపాధి పథకం అమలు అయ్యేలా చూడాలన్నారు. అలాగే కోడుమూరులో ఈ నెల 7, 8వ తేదీలలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 12వ మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం మహాసభలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మధు, రామాంజనేయులు, మద్దిలేటి, గోపి, అంజి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కె.సింగవరంలో టీబీపై సర్వే



కె.సింగవరంలో సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సి.బెళగల్: మండల పరిధిలోని కె.సింగవరం గ్రామంలో గురువారం టీబీపై సర్వే నిర్వహించారు. డివిజన్ టీబీ నివారణ సూపర్‌వైజర్ మహేంద్ర ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలో సర్వే చేశారు. ఇంటింటికీ తిరిగి గ్రామ ప్రజల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు పంపించి ఫలితాలను వెల్లడిస్తామని టీబీ నివారణ సూపర్‌వైజర్ తెలిపారు. పాజిటీవ్ వచ్చి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామని తెలిపారు.

శనగ పంట పరిశీలన



సి.బెళగల్‌లో శనగ రైతుకు సూచనలు చేస్తున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: మండల పరిధిలోని చింతమానుపల్లె, సి.బెళగల్‌లో గురువారం ఏఓ మల్లేష్‌కుమార్ పర్యటించి రబీలో సాగు చేసిన శనగ పంటలను పరిశీలించారు. పంటలో లద్దె పురుగును గుర్తించిన ఆయన రైతులకు సూచనలు చేశారు. శనగ పంటలో లద్దె పురుగుల నివారణకు క్లోరినోఫాస్ మందును పిచికారీ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలలోని ఆర్బీకేలను తనిఖీ చేసి రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయ సహాయకులకు ఆదేశించారు. సి.బెళగల్‌లోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణం తనిఖీ చేసి నిల్వలను, రికార్డులను పరిశీలించి నివేదికలను నమోదు చేసుకున్నారు.

సూర్యనారాయణకు ఘన నివాళి

కల్లూరు: కామ్రేడ్ సూర్యనారాయణ 35వ వర్ధంతి కార్యక్రమంను కల్లూరులోని సూర్యనారాయణ భవనంలో గురువారం నిర్వహించారు. న్యూసిటీ కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి గడపకూ లబ్ధి



లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

కల్లూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 32వ వార్డు 80వ వార్డు సచివాలయం పరిధిలోని పోలీసు కాలనీలో స్థానిక కార్పొరేటర్ సాన శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను వివరిస్తూ, బుక్‌లెట్లను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సాపురు మాధురి, కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్‌రెడ్డి, దండు లక్ష్మీకాంతరెడ్డి, ఎరుకల వెంకటేశ్వర్లు, ఇప్పల నారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఆల ప్రభాకర్‌రెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివ శంకర్‌రెడ్డి, 21వ వార్డు ఇన్‌చార్జ్ బాల చంద్రారెడ్డి, నాయకులు ఎ.హనుమంతురెడ్డి, సందేపోగు శివ, పెద్దన్న, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం జగనన్న
- పెన్షన్ వారోత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు

సి.బెళగల్: పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రం సి.బెళగల్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఎంపీడీఓ రాముడు, ఈఓఆర్డీ సందీప్ ఆధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. కరోనా వల్ల రాష్ట్రానికి ఆర్థికపరమైన ఒడిదుడుకులు వచ్చినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలను నిరాటంకంగా అమలు చేశారన్నారు. సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, దీనిని చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. కరోనా కష్ట కాలంలో దేశంలో ఎక్కడాలేని విధంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, మరోపక్క ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో ప్రజలను పట్టించుకోకుండా ప్రతిపక్ష నేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దాకున్నారని, కనీసం ఒక్క చిన్న సేవా కార్యక్రమం కూడా చేపట్టలేదని ఎమ్మెల్యే విమర్శించారు.

బ్రిటీష్‌కాలం నాటి రికార్డుల ప్రక్షాళన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశంలోనే ఎక్కలేని విధంగా, ఎవరికి సాధ్యంకాని అత్యంత ప్రధానమైన భూ రికార్డుల స్వచ్ఛీకరణ చేపట్టడం హర్షణీయమని ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. బ్రిటీష్‌కాలం నాటి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో రైతుల, ప్రజల భూ సమస్యలు తొలగిపోతాయన్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేశారన్నారు. గొప్ప గొప్ప కార్యక్రమాలను చేపడుతున్న తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న ప్రతిపక్ష నాయకుల చేష్టలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎంపీపీ బొంతల మునెప్ప, జెడ్పీటీసీ సభ్యుడు గిరిజోను, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకరామిరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాష మాట్లాడారు. అనంతరం సీఎం చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. అదేవిధంగా మండలంలో నూతనంగా మంజూరైన 275 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శులు మహానంది, బాయికాటి మద్దిలేటి, బ్రాహ్మణదొడ్డి, కొత్తకోట, ఈర్లదిన్నె సర్పంచ్‌లు దస్తగిరి, శ్రీనివాసులు, పెద్దక్క, ఎంపీటీసీ సభ్యులు మణిమోహన్‌రెడ్డి, నడిపిసోమన్న, శోభారాణి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ సీబీ తులసిరెడ్డి, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, వైకేపీ ఏపీఎం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రసాయన మందుల వాడకాన్ని తగ్గించాలి

- ఏడీఏ సాలురెడ్డి



శనగ పంటపై పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

కోడుమూరు: పంటలు సాగుచేసే రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని తగ్గించుకోవాలని కర్నూలు ఏడీఏ సాలురెడ్డి సూచించారు. డాక్టర్ వైఎస్సార్ పొలంబడిలో కార్యక్రమంలో భాగంగా గురువారం కోడుమూరులో శనగపంట సాగు, సాగుపద్ధతులు, మెలకువలపై మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఏ సాలురెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్సార్ పొలంబడి రైతులకు ఒక వరంలాంటిదన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయము, నాణ్యమైన దిగుబడి సాధించేందుకు సహసిద్ధ వనరులను ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా భూసార పరీక్షలతో వానపాములు, సేంద్రియ ఎరువుల వినియోగం, అంతర పంటలసాగుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ తస్లీమ, వ్యవసాయ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న చెప్పారంటే.. చేస్తారంతే

- ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంపు
- ఎమ్మెల్యే కాటసాని, మేయర్ రామయ్య



లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ రామయ్య

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పారంటే చేసేస్తారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పెన్షన్ కానుకను విడతల వారీగా పెంచి లబ్ధిదారులకు అందజేస్తున్నారని చెప్పారు. గురువారం కల్లూరు అర్బన్ 30వ వార్డు శరీన్‌నగర్ పార్కులో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని, మేయర్ రామయ్య ముఖ్య అతిథులుగా హాజరై 26 నుంచి 35వ వార్డుల్లోని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో పేదల ఇబ్బందులను కళ్లారా చూసి నవరత్నాల పథకాలను ప్రకటించారన్నారు. అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తున్నారన్నారు. కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారినా పేదల కోసం సంక్షేమ పథకాలను నిరాటకంగా కొనసాగించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు.

అర్హతే ప్రామాణికంగా పెన్షన్
అవ్వాతాతలు, ఒంటరి మహిళలు ఇతర లబ్ధిదారుల మోహాల్లో చిరునవ్వే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్‌ను అందిస్తోందని ఎమ్మెల్యే కాటసాని, మేయర్ రామయ్య అన్నారు. ఈ మాసంలో రూ. 250 అదనంగా పెంచి పెన్షన్‌దారుల చేతికి రూ. 2,750 అందిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత మొత్తంలో పెన్షన్లు అందించడం లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పెన్షన్‌కు అర్హత ఉన్నప్పటికీ జన్మభూమి కమిటీ సిపారసులపై ఆధార పడాల్సి వచ్చేదన్నారు. నేడు రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పెన్షన్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం తొలగిపోవాలన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో నిజమైన పేదలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. వలంటీర్లు వారి కేటాయించిన 50 కుటుంబాలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్‌రెడ్డి, సాన శ్రీనివాసులు, ఎరుకల వెంకటేశ్వర్లు, సాపురు మాధురి, ఇప్పల నారాయణరెడ్డి, దండు లక్ష్మీకాంతరెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివ శంకర్‌రెడ్డి, టీపీఆర్ఓ(మెప్మా అధికారి) వెంకటలక్ష్మి, 21వ వార్డు ఇన్‌చార్జ్ బాలచంద్రారెడ్డి, 35వ వార్డు ఇన్‌చార్జ్ సాపురు వీరయ్య, 30వ వార్డు ఇన్‌చార్జ్ సంజన్న, తిరుమలేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి

- 'గడప గడప'లో ఎమ్మెల్యే సుధాకర్



మునగాలలో లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

గూడూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ సచివాలయ ఉద్యోగులు, అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని మునగాలలో మూడవ రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ముందుగా స్థానిక సచివాలయం, ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారులను సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వలంటీర్, సచివాలయ వ్యవస్థను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. కావున సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఎవరి సిఫార్సులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా సచివాలయాల ద్వారా గత మూడున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజల బ్యాంక్ ఖాతాల్లో రూ.1.80 లక్షల కోట్ల నిధులను జమ చేసిందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథకాల ద్వారా మేలు చేశామన్నారు. ఇటీవలే ప్రభుత్వం సామాజిక పింఛన్‌ను రూ. 2500 నుంచి రూ. 2750కు పెంచడం జరిగిందని, వచ్చే విడతలో పింఛన్ సొమ్ము రూ.3000లకు పెరుగుతుందన్నారు. వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు, వాగ్దానాలను 98 శాతానికి పైగా అమలు చేశారన్నారు. గ్రామంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ సచివాలయానికి మంజూరైన రూ.20 లక్షల నిధులతో అవసరమైన కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు గోపాల్, జెడ్పీటీసీ సభ్యుడు మౌలాలి, వైస్ ఎంపీపీ సువార్తమ్మ, గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జె.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లక్ష్మన్న, పట్టణ కన్వీనర్ అబేలు, నాయకులు రామాంజనేయులు, డీలర్ లక్ష్మన్న, మట్టి లక్ష్మన్న, చాకలి సుంకన్న, సలీంబాష, శ్రీనివాసులు, రాముడు, వీరేష్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

7న మెగా ఉద్యోగ మేళా

ఓర్వకల్లు: పాణ్యం నియోజకవర్గ స్థాయిలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 7వ తేదీన మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీఎం వెంకటరామిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డీఆర్‌డీఏ, ఎస్ఈఈడీఏపీ, ఏపీఎస్ఎస్‌డీసీ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్సేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పొదుపు భవనం(ఎంఎంఎస్)లో శనివారం ఉదయం 9 నుంచి 765 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కియా మోటర్స్, ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్, జియోమార్ట్, కాలిబర్(ఎస్‌బీఐ కార్డ్స్), శ్రీరామ చిట్స్, అపోలో ఫార్మసి, బీఎంఎస్ సెక్యూరిటీ సర్వీస్, అమరరాజ బ్యాటరీస్, డిక్సాన్, రిలయన్స్ రిటైల్ మార్ట్ తదితర 15 కంపెనీలలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు చేపడుతారన్నారు. పది, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, బీటెక్, డిగ్రీ చదువుకున్న వారు, వయస్సు 18 నుంచి 35 ఏళ్లకు మించకుండా ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లోగాని, ఓర్వకల్లు పొదుపు భవనంలో 6వ తేదీలోగా దరఖాస్తులను సమర్పించాలన్నారు. వివరాలకు 630037877, 7981682826 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

పాఠశాలల తనిఖీ

పాణ్యం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎస్ఏ (సమ్మెటీవ్ అసెస్‌మెంట్)పరీక్షల నిర్వహణపై రాష్ట్ర పరిశీలకులు డీడీ సామేల్ ఆరా తీశారు. బుధవారం తమ్మరాజుపల్లె ప్రాథమిక పాఠశాల, సుగాలిమెట్ట వద్ద ఉన్న ఏపీ మోడల్‌స్కూల్‌ను తనిఖీ చేశారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, వంటశాల, కాంపౌండ్‌వాల్, గదులు, టెబుల్స్, విద్యాబోధన, సమ్మెటీవ్ పరీక్షలు తదితర వాటి గురించి ఎంఈఓ కోటయ్య, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు రాజశేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



తమ్మరాజుపల్లె ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న డీడీ సామేల్

18న క్రికెట్ పోటీలు

కర్నూలు (న్యూటౌన్): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 18వ తేదీన మండల స్థాయి హార్డ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఉల్చాలలోని పోతన్న గట్టులో నిర్వహించనున్నట్లు ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.20,016, రెండవ బహుమతి రూ.10,016 అందజేస్తామన్నారు. ఎంట్రీ ఫీజు రూ.500 ఉంటుందని, మరిన్ని వివరాలకు 95150 50519, 79978 78245, 88864 68433, 73307 30733 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

25739.01 ఎకరాల్లో రీ సర్వే పూర్తి

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలంలోని గ్రామాల్లో ఈ నెల 5వ తేదీ గురువారం నాటికి 25739.01 ఎకరాల్లో భూముల రీ సర్వే పూర్తయిందని కర్నూలు రూరల్ తహసీల్దార్ డి.వెంకటేష్ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 21 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పక్కాగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో చేపడుతున్న సర్వేపై ఎప్పటికప్పుడు వీఆర్‌ఓలు, గ్రామ సర్వే సహాయకులతో సమీక్షిస్తున్నామని తెలిపారు. రైతు లు సర్వేబృందాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నాటుసారా స్వాధీనం

పాణ్యం: మండల పరిధిలోని తమ్మరాజుపల్లె గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను పట్టుకున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. వారి నుంచి 15లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. మహిళలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే పిన్నాపురం గ్రామంలో విజయ్‌నాయక్ అనే వ్యక్తి వద్ద నుంచి 32 క్వాటర్ బాటిళ్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శ్రీవారి దర్శనానికి..

గడివేముల: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొరటమద్ది గ్రామస్తులు గురువారం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వెళ్లారు. గ్రామంలో కొత్తగా వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించనున్నడంతో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా టీటీడీ వారు గ్రామస్తులకు స్వామి దర్శనానికి అవకాశం కల్పించారు. దీంతో ఉచితంగా ఏర్పాటు చేసిన బస్సులో 49 మంది మహిళలు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమలో సర్పంచ్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలకు వెళ్తున్న కొరటమద్ది గ్రామస్తులు

నేడు పెన్షన్ కానుక పంపిణీ

ఓర్వకల్లు: మండల కేంద్రం ఓర్వకల్లులోని పొదుపు లక్ష్మి భవన్ ప్రాంగణంలో శుక్రవారం వైఎస్సార్ పెన్షన్ వారోత్సవాల్లో భాగంగాఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో పాత పెన్షన్లు 7402 ఉండగా, ఈ ఏడాది కొత్తగా మరో 284 పెన్షన్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రస్తుతం మొత్తం కలిపి 7686 మంది లబ్ధిదారులు ఉన్నట్లు చెప్పారు.

126 మందికి పెన్షన్ల పునరుద్ధరణ: మండలంలో ప్రస్తుతం 284 మందికి కొత్తగా పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. పాత పెన్షన్లలో 141 మందికి అధికారులు నోటీసులు జారీ చేశారు. తర్వాత విచారణ జరిపారు. అందులో కేవలం 15 మంది మాత్రమే వివిధ కారణాల వల్ల అనర్హులుగా తేలడంతో వాటిని తిరస్కరించారు. మిగిలిన 126 మందికి పెన్షన్లను అధికారులు పునరుద్ధరించారు.


ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



కర్నూలు ఆసుపత్రిలో లబ్ధిదారుడు దేవరాజుకు పింఛన్ డబ్బు అందజేస్తున్న వలంటీర్ సుధారాణి

కోడుమూరు: మండలంలోని లద్దగిరి గ్రామానికి చెందిన దేవరాజు నూతనంగా వైఎస్సార్ పెంఛన్ కానుక మంజూరు అయ్యింది. అయితే అతను గత వారం కిందట చిన్న పాటి ప్రమాదానికి గురై చేయి విరగడంతో కర్నూలోని ఓమినీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ సుధారాణి గురువారం స్వయంగా కర్నూలు వెళ్లి ఆసుపత్రిలో దేవరాజు వేలిముద్ర తీసుకొని నూతన పింఛన్ డబ్బులను అందజేసింది. దీంతో లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా, వలంటీర్‌ను సచివాలయ ఉద్యోగులు, మండల అధికారులు అభినందించారు.

పదిలో ఉత్తీర్ణత శాతం పెంచాలి



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ సునీలమ్మ

గూడూరు రూరల్: పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ సునీలమ్మ పేర్కొన్నారు. మునగాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, ఎస్ఏ-1 పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పరీక్షల్లో కాపీయింగ్‌కు పాల్పడకుండా సొంతంగా రాయాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలి

కర్నూలు (టౌన్): ఈ నెల 13, 14 తేదీలలో గన్నవరంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటాలని సాంఘిక సంక్షేమ ఉద్యోగుల సంఘం సభ్యుడు గంగాధర్ అన్నారు. గురువారం స్థానిక బిక్యాంప్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే హ్యాండ్‌బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో వచ్చిన అవకాశాన్ని క్రీడాకారులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు మహబూబ్ సుభాని, సుబ్బయ్య, బడే సాహెబ్ పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు చరిత్రాత్మక నిర్ణయం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



కొత్తగా మంజూరైన పెన్షన్‌ను దస్తగిరమ్మకు అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం/గడివేముల: వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపుతో చరిత్రాత్మక నిర్ణయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారని పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద, గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పెన్షన్ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని నూతనంగా మంజూరైన పెన్షన్‌ల సొమ్మును లబ్ధిదారులకు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలకు, వితంతువులకు తదితర పెన్షన్‌దారులకు పెన్షన్ సొమ్మును పెంచుతూ రూ.2750 చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. పాణ్యం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గడివేముల గ్రామంలో 220 కేవీ సబ్‌స్టేషన్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతులకు అవసరమైన గోడౌన్లను త్వరలోనే నిర్మిస్తామన్నారు. కాగా గడివేముల గ్రామంలో బొంతల సుబ్బరాయుడు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.



సున్నీ మసీదు కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

మసీదు కమిటీకి నియామక పత్రాల అందజేత : పాణ్యం మండల పరిధిలోని కౌలురు గ్రామ పరిధిలోని సున్నీ మసీదుకు వక్ఫ్‌బోర్డు సీఈఓ నుంచి వచ్చిన కమిటీ నియామక పత్రాలను ఎమ్మెల్యే కాటసాని సభ్యులకు అందించారు. కమిటీ ప్రెసిడెంట్‌గా అహ్మద్‌ఉసేన్, వైస్ ప్రెసిడెంట్‌గా చందమామబాబు, సెక్రటరీగా తాజుద్దీన్, జాయింట్ సెక్రటరీగా డి.సి ఉసేన్, సభ్యులుగా జాకీర్‌తో పాటు 11 మందితో కూడిన కమిటీ సభ్యుల నియామక పత్రాలు అందించారు. పాణ్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సద్దల సూర్యనారయణరెడ్డి, జెడ్పీటీసీ సద్దల సరళమ్మ, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, కరుణాకర్‌రెడ్డి, పుల్లయ్య తదితరులు, గడివేముల కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయసింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, ఎంపీటీసీలు మద్దమ్మ, సర్పంచ్‌లు కత్తి తులషమ్మ, రామ్మోహన్‌రెడ్డి, శేఖర్, మాలిక్‌బాషా, ఉప సర్పంచ్‌లు బాలచెన్ని, శివానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథరెడ్డి, పుల్లయ్య, ఎల్లారెడ్డి, సుబ్బారెడ్డి, రాఘవయ్య, గోపాలయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.